## రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు **కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** జిల్లా నందు **జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల** రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన **గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి** జిల్లాల నందు **బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు** మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675



సంపుటి 7 | సంచిక 276 | కర్నూలు | సోమవారం, 19 ఫిబ్రవరి 2024 | పేజీలు 7 | వెల రూ. 5.00

Published from Kurnool | Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


# మళ్ళీ మోదీదే.. అధికారం

## దేశ ప్రజలకు అనుమానమే లేదు : అమిత్ షా




దిల్లీ, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :

ప్రధాన మంత్రి మోదీ మరోసారి అధికారాన్ని నిలబెట్టుకుంటారనే అంశంలో దేశ ప్రజలకు ఎలాంటి అనుమానం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం అంత్య దశకు చేరుకున్నాయని.. వచ్చే మోదీ 3.0 ప్రభుత్వంలో అవి పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలను మహాభారత యుద్ధంతో పోల్చిన ఆయన.. మోదీ ఒకవైపు.. కుటుంబ పార్టీలకు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ మరోవైపు ఉన్నాయని వ్యాఖ్యానించారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న భాజపా జాతీయ మండలి సమావేశాల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మోదీ పేద ప్రజలు, దేశ అభివృద్ధి కోసం ఆలోచిస్తారని షా అన్నారు. మరోవైపు ప్రతిపక్ష కూటమి 'ఇండియా' కూటమి నేతలు తమ వారసులను ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిని చేయడంలో నిమగ్నమయ్యారని విమర్శించారు. భాజపాలోనూ ఇదే తరహా విధానం ఉండి ఉంటే ఒక చాయ్‌వాలా కుమారుడు ప్రధాని అయ్యేవాడు కాదని అన్నారు. మోదీని ఓడించేందుకు రాకుమారులంతా ఏకమయ్యారని పరోక్షంగా ప్రతిపక్ష కూటమి పార్టీ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బుజ్జగింపు రాజకీయాల వల్లే రామమందిర ప్రాణప్రతిష్ఠ ఆహ్వానాన్ని కాంగ్రెస్ నిరాకరించిందని ధ్వజమెత్తారు.

# జగన్... దమ్ముంటే

## బహిరంగ చర్చకు రా : చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :



రాప్తాడు సభలో సీఎం జగన్ వ్యాఖ్యలకు తెదేపా అధినేత చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. "జగన్‌తో చర్చకు నేను సిద్ధం. నాతో చర్చకు వచ్చే దమ్ముందా? బూటకపు ప్రసంగాలు కాదు.. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి. అభివృద్ధి పాలన ఎవరిదో.. విధ్వంసం పాలన ఎవరిదో చర్చిద్దాం. ఎవరి పాలన స్వర్ణయుగమో.. ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్.. సంక్షేమం గురించి చెప్పడమా? రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కాదు.. విధ్వంసం కనిపిస్తోంది. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్సే జగన్‌కు చివరి ఛాన్స్. మీ ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టేందుకు జనం కసితో ఉన్నారు. ఓటమి భయంతో బదిలీలంటూ 77 మందిని జగన్ మడత పెట్టారు. మిగిలిన వైకాపా ఎమ్మెల్యేలను జనం మడతపెడతారు" అని విమర్శించారు.

# జేపీ నడ్డా పదవీ కాలం పొడిగింపు

దిల్లీ, ఫిబ్రవరి 18 : భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. ఈ ఏడాది జూన్ వరకు ఆయనే పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు భాజపా జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నిర్ణయం తీసుకున్నారు.నడ్డా నాయకత్వంలో పలు రాష్ట్రాల్లో పార్టీ విజయం సాధించిందని, ఈ విజయోత్సాహాన్ని కొనసాగిస్తూ ఆయన పదవీకాలాన్ని పొడిగించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ఇటీవల కేంద్రమంత్రి హోంమంత్రి అమిత్ షా తెలిపారు. తాజాగా పార్టీ జాతీయ కార్యవర్గం ఈ నిర్ణయాన్ని ఆదివారం ఆమోదించింది. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదంతో వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం నడ్డాకు అప్పగించినట్లు భాజపా తెలిపింది. 2019 వరకు పార్టీ చీఫ్‌గా అమిత్ షా వ్యవహరించారు. ఆ తర్వాత నడ్డా పార్టీ అధ్యక్ష బాధ్యతను స్వీకరించారు.దిల్లీలో జరుగుతున్న పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలకు భాజపా అగ్రనేతలతో పాటు వేల మంది కార్యకర్తలు హాజరయ్యారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి అధికారం చేజిక్కించుకునేందుకు భాజపా తీవ్రంగా యత్నిస్తోంది. 2019 ఎన్నికల్లో పార్టీ కోల్పోయిన 161 స్థానాలపై దృష్టిని కేంద్రీకరిస్తోంది. వీటిలో 67 స్థానాల్లో కచ్చితంగా విజయం సాధించాలని ప్రధాని మోదీ లక్ష్యంగా విధించినట్లు కార్యకర్తలకు తెలిపారు. ఈ సారి భాజపా 370 సీట్లు.. ఎన్డీయే 400 సీట్లకు పైగా సొంతం చేసుకుంటుందని జేపీ నడ్డా ధీమా వ్యక్తం చేశారు.



# తెలంగాణ అభివృద్ధికి

## మెగా మాస్టర్ ప్లాన్ : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) : తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకొస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. విజన్ -2050 దిశగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్ నానక్ రామ్ గూడలో తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ భవనాన్ని సీఎం ప్రారంభించారు. ప్రపంచంతో ఈ నగరం పోటీ పడుతోందని.. పెట్టుబడులకు అనువైన ప్రాంతమన్నారు."గత 30 ఏళ్లలో రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ హైదరాబాద్ అభివృద్ధి కొనసాగింది. ఈ మహా నగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా విభజించి ముందుకు తీసుకెళతాం. అవుటర్ రింగ్ రోడ్డు సమీపంలోని 25వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్ , కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజలకు ఉపయోగపడేలా మెట్రో విస్తరణ చేపడతాం. ఫార్మా సిటీలు కాదు.. ఫార్మా విలేజ్ లు ఏర్పాటు చేస్తాం. అపోహలు వద్దు.. మా ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉంది. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేదిలేదు" అని రేవంత్ రెడ్డి అన్నారు.



# నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్

- మళ్లీ మోసం చేయడానికే మినీ డీఎస్సీ
- ఈసారి జగన్ నమ్మితే అధోగతేనిరుద్యోగులతో ముఖాముఖిలో టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

**కడప సిటీ, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) :**
ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, అధికారంలోకి వచ్చిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. హోటల్ హరితలో ఆదివారము శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి నిర్వహించిన నిరుద్యోగులతో ముఖాముఖి కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండడంతో మరోమారు నిరుద్యోగ యువతను మభ్య పెట్టే అందుకే, మినీ డీఎస్సీ ని విడుదల చేశారన్నది, యువత గ్రహించాలన్నారు. ప్రతి నెల రిజర్వ్ బ్యాంకు నుండి ఒక లక్ష, 5000 కోట్లు అప్పులు తెచ్చుకుంటూ, రాష్ట్రాన్ని, అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చి, రాష్ట్రాన్ని దివాలాస్థితికి తీసుకువెళ్లారని, అప్పులపై ఆయన నిప్పులు చెరిగారు. ప్రపంచంలోనే రాష్ట్రాల ముఖ్యమంత్రుల కన్నా సీఎం జగన్ ధనికుడు అన్నారు. డిగ్రీ పట్టాలు పొందిన యువతకు, ఈ వైసిపి ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని, వాలంటరీ ఉద్యోగాలు ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం ఆ పార్టీ నేతలకే చెల్లిందన్నారు. ఉద్యోగాలు లేక, ఉపాధి లేక యువత అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఫాతిమా మెడికల్ కాలేజీ గుర్తింపు రద్దు చేసినప్పుడు వందమంది వైద్య విద్యార్థులు రోడ్డున పడితే, వారికి రైలు చార్జీలు భరించి, అప్పటి కేంద్ర మంత్రి నడ్డా వద్దకు తీసుకు వెళితే, చదువుకునే అవకాశం కల్పించారని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం హయాంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు కియా కార్ల పరిశ్రమను తీసుకువచ్చి 13 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని, విదేశీ విద్యకు యువతను ప్రోత్సహించి ఆర్థిక సాయం అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలి వెళ్లడంతో,






పెట్టుబడిదారులు రావడానికి భయపడుతున్నారని అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తే, ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి లభిస్తుందన్న ఆలోచ నే ఈ ప్రభుత్వానికి లేదన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ మూడు రాజధానుల ప్రస్తావన తెచ్చి, అమరావతి రైతులను ఉద్యమ బాట పట్టించి, ఇప్పుడు హైదరాబాదే అనడం ఎవరిని మోసం చేయడానికి అని ఆయన నిలదీశారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి యువతకు దేశ,విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే, అవినీతి జరిగిందని, అక్రమ కేసుతో చంద్రబాబును జైలుకు పంపి, భూతద్దంతో వెతికి, అవినీతిని నిరూపించలేక, వైసీపీ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా అభాసు పాలైందని, వైసిపి ప్రభుత్వ అక్రమ కేసులపై నిప్పులు చెరిగారు. యువత భవిష్యత్తు ఆలోచించి విజన్ గల నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన నిరుద్యోగులకు సూచించారు. కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ నమ్మి ప్రజలు అధికారమిస్తే, ప్రజా వేదికను కూల్చి జగన్ తనేంటో ప్రజలకు తెలియపరిచారని చెప్పారు. కేవలం రూ,5 కు పేదల కడుపు నింపుతున్న అన్నా క్యాంటీన్లను కూల్చి, పేదల ఆకలి మంటలు రగిలించిన జగన్ ప్రభుత్వాన్ని కూలదోయడం ఖాయమన్నారు. రాష్ట్ర విభజనతో 16 వేల కోట్ల లోటులో రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు, తెలంగాణ రాష్ట్రానికి దీటుగా ఏపీని అభివృద్ధిలో పరుగులు తీయించారని ఆమె గుర్తు చేశారు. సంపద సృష్టికర్త చంద్ర బాబు అయితే, రాష్ట్ర వినాశన కర్త జగన్ గా ఆమె అభివర్ణించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఉద్యోగ, ఉపాధి కోసం యువత చంద్రబాబుకు పట్టం కడితేనే, భవిష్యత్తు అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాజధాని అమరావతికి మూడు యూనివర్సిటీలలో తీసుకువచ్చారని అన్నారు. అన్ని ఉద్యోగాలు భర్తీ చేశారని చెప్పారు. ఎన్నికలు వస్తున్నాయని డీఎస్సీ కి వైసిపి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందన్నది యువత ఎరగాలన్నారు. ఆసక్తి కల యువత న్యాయ విద్య అభ్యసించే అందుకు, తన న్యాయ కళాశాలలో అవకాశం ఇస్తానని ఆయన యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట సాయి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రాఘవరెడ్డి, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన మహేష్ బాబు అభిమానులు

**కర్నూలు, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) :**




కర్నూలు నగరంలోని సూపర్ స్టార్ క్రిష్ణ, మహేష్ బాబు అభిమానులు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్‌కు మద్దతు ఇచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం మౌర్య ఇన్‌లో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ మహేష్ బాబు అభిమానులు తనకు మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. కుల,మతాలకు అతీతంగా హీరోలను అభిమానించినట్లే.. ప్రజాసేవ చేసే తనను కూడా కుల,మతాలకు అతీతంగా ఎన్నుకోవాలని కోరారు. సూపర్ స్టార్ క్రిష్ణ, మహేష్ బాబు అభిమానులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. స్టార్ హీరోల సినిమా విడుదల సమయంలో రాజకీయాలు చేస్తున్నారని.. టికెట్ల విషయాన్ని పూర్తిగా ఫ్యాన్స్‌కే వదిలేయాన్నారు. రాజకీయాలు చేయడం వల్ల అభిమానులు కొట్టుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. ఇక కర్నూల్లో యువతకు ఉద్యోగాలు ఎంతో అవసరమన్నారు. తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు ప్రతి 3 నెలల నుండి 6 నెలలకు ఒకసారి జాబ్‌మేళా నిర్వహిస్తానని పేర్కొన్నారు. యువత అందరిలో చైతన్యం తీసుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు అహ్మద్, సురేష్, రవి కుమార్, సమీర్, మధు, సలీం, రెడ్డి, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ సోదరులంతా మీకు వైసిపి ప్రభుత్వం మేలు చేసి ఉంటే ఓటు వేయండి

**ఎమ్మెల్యే రాచమల్లు**



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 18 (శ్రీ చక్ర):**
మార్కెట్ సోదరులంతా వైసీపీ ప్రభుత్వం మేలు చేసి ఉంటే వైయస్సార్ జెండాకు ఓటు వేయండి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పట్టణంలోని తాత్కాలిక కూరగాయల మార్కెట్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ వర్తకులును అన్ని రకాలుగా ఆదుకున్నది వైసీపీ నే అన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.


## ప్రొద్దుటూరు నుండి సిద్ధం సభకు భారీగా తరలి వెళ్తున్న వైసిపి కార్యకర్తలు, అభిమానులు




**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 18 (శ్రీ చక్ర) :**
ఆదివారం జరగనున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి సిద్దం సభకు ప్రొద్దుటూరు నుండి వైసీపీ శ్రేణులు భారీగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్ళారు. రాయలసీమ లోని 49 నియోజకవర్గాలకు సంబంధించి జరిగే ఈ సభలో ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి కూడా బస్సులు ప్రవేట్ వాహనాలలో తరలివెళ్ళారు. ప్రతి వార్డు నుండి పెద్ద ఎత్తున వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా జన సమీకరణ చేసి సిద్దం సభకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో టిడిపి జెండాను గెలిపించాలి

**ప్రచారం చేస్తున్న టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు**



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 18(శ్రీచక్ర):**
ప్రొద్దుటూరులో టిడిపి జెండాను గెలిపించాలని సి. ఎం. సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం 2వ రోజు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు సుబ్బిరెడ్డి కొట్టాలు, చౌడమ్మ దేవాలయం గుడి వద్ద నుండి.బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముక్తియర్, ఈ. వి. సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, టీడీపీ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముస్లింలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

**కర్నూల్ టీడీపీ ఇన్ చార్జ్ భరత్**




**కర్నూలు, ఫిబ్రవరి 18(శ్రీచక్ర):**
ముస్లింలకు అండగా తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని 48వ వార్డు పరిధిలోని ప్రకాష్ నగర్ రోజా ప్రాంతంలో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర అనే కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ముస్లిం సోదరులను, మహిళలను, యువతను కలిసి మాట్లాడారు. ఈ ఐదేళ్లలో ముస్లింలు ఎంతో నష్టపోయారని చెప్పారు. ముస్లింలందరూ ఓటు వేసి గెలిపించిన నాయకులు ముస్లింలకు ఏమి చేయలేదని వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ముస్లింలకు అండగా ఉండి అన్ని సంక్షేమ పథకాలు అందజేసి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లింలకు ఎంతో ఉపయోగపడే దుల్హన్ పథకానికి ఈ ప్రభుత్వం నిబంధనలు పెట్టడం వల్ల అర్హులకు అందకుండా పోయిందన్నారు. తమ ప్రభుత్వం వస్తే ముస్లింలకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేలా చంద్రన్న రంజాన్ కానుకను మళ్ళీ అందిస్తామన్నారు. ముస్లింలందరూ ఏకమై ఈ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. కర్నూల్లో తనను గెలిపిస్తే ముస్లింలందరికీ మంచి భవిష్యత్తు అందిస్తానని టి.జి భరత్ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వంలో అమలు చేసే ఉచిత ఇసుక విధానం వల్ల పనులు పెరుగుతాయని చెప్పారు. వార్డు పర్యటనకు వచ్చిన టి.జి భరత్ కు స్థానికులు సమస్యలు చెప్పుకున్నారు. తాను గెలిచాక అన్నింటినీ క్రమ పద్ధతిలో పరిష్కరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్సూర్ ఆలీఖాన్, దేవా, ముంతాజ్, శ్యామ్ పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జీవిత చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**గౌరవ అధ్యక్షులు అంబారపు వెంకటేశ్వర్లు**



**కడప సిటీ, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) :**
ప్రస్తుత పరిస్థితుల్లో చత్రపతి శివాజీ మహారాజును యువత ఆదర్శంగా తీసుకో వలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఆదివారం శోభాయాత్ర లో అందరూ పాల్గొని విజయవంతం చేయడం చాలా ఆనందంగా ఉందని, చత్రపతి శివాజీ ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు అంబారపు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని కడప నగరంలో శివాజీ శోభాయాత్ర నిర్వహించారు. కడప నగరంలోని బిల్డప్ సర్కిల్ సమీపంలోని అంబాభవాని ఆలయం వద్ద నుండి శోభాయాత్రను ప్రారంభించారు. అక్కడి నుండి కడప ప్రధాన కూడలి మీదుగా యాత్ర సాగింది. ఈ శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19 న ప్రతి హిందువు ఘనంగా నిర్వహించుకుంటున్నారని, ఇందులో భాగంగా ముందస్తు వేడుకలను ఆదివారం కడపలో శోభయాత్రలో రూపంలో నిర్వహించామన్నారు. ప్రతి హిందువు హిందువుగా జీవించాలని హిందువుగా గర్వించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఈ శోభాయాత్రలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,టిడిపి కడప ఇన్చార్జ్ మాధవి రెడ్డిలు పాల్గొని కోలాటం వేసి అందరిని ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రవిశంకర్ రావు చవన్, సురేష్ ట్రెజరర్ వీరేంద్ర రావు, పెద్ద ఎత్తున హిందూ ధార్మిక వేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బీసీలను ఓటర్ల గానే చూస్తున్న ఇరు పార్టీల నాయకులు




**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
బీసీలను ఓటర్ల గానే చూస్తున్న ఇరు పార్టీ నాయకులు బిసిలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని బిసి ఆత్మ గౌరవ సభలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు ఆధ్వర్యంలో బిసి ఆత్మ గౌరవ సభ నిర్వహించారు. ముందుగా బొర్రా రామాంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ప్రొద్దుటూరు లో బిసి ఎమ్మెల్యే లేడని తెలిపారు. బిసి లను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని, బిసిలకు సమన్యాయం, సామాజిక సాధికారత అంటారే కానీ వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసే చర్యలు లేవన్నారు. అనంతరం ప్రముఖ న్యాయవాది గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ, ప్రాంతీయ పార్టీలన్నీ బిసిలకే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసిలపై దాడులు, హత్యలు చేసిన వారిని రానున్న ఎన్నికలలో ఓడించాలని తెలిపారు. బిసిల సామాజిక సాధికారత పేరు తో యాత్రలు చేసి పార్టీ బిసిలకు చేసిందేమీ లేదని, అదేవిధంగా బిసిలకు అన్యాయానికి గురవుతున్నారని మాట్లాడే పార్టీ కూడా బిసిల కోసం కృషి చేయడం లేదన్నారు. బిసిలకు ఏ పార్టీ టికెట్ ఇచ్చినా ఆ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. బిసిలకు ఏ పార్టీ టికెట్ కేటాయించని పక్షంలో ప్రతి కులం నుండి నామినేషన్లు దాఖలు చేసి బిసిల ఐక్యత చాటాలన్నారు. బిసిల కోసం పోరాడటానికి తాను సిద్దమన్నారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిసి సోదరులందరినీ కలుసుకోవడం ఆనందకరమన్నారు. బిసి, యాదవ సామాజిక వర్గం నుండి తాను ఎమ్మెల్సీ గా ఎదగడం కోసం బిసిల సహకారం మరువలేనిదన్నారు. బిసిలకు ఎటువంటి సమస్యలున్న పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రముఖ న్యాయవాది చెన్నా సరళాదేవి మాట్లాడుతూ బిసిలంటే ఎవరి పైనా ఆధారపడే వ్యక్తులు కాదని, కులవృత్తులు చేసుకొని జీవించేవారన్నారు. బిసి లంతా సంఘటితమై రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం పోరాడాలని వివరించారు. ప్రస్తుతం అన్ని బిసి సంఘాలు పోరాడుతున్నందున బిసిలకే టికెట్ వచ్చే అవకాశం ఉందన్నారు. సమైక్యంగా పోరాడితే విజయం సాధించవచ్చన్నారు. బిసి నాయకులు శ్యామ్ కురవ మాట్లాడుతూ బిసిల నుండి చాలా మంది అసెంబ్లీ కి వెళ్లాలన్నారు. యువత ఆలోచించి మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. జిల్లా బిసి అధ్యక్షుడు లింగమూర్తి మాట్లాడుతూ కడపలో బిసి భవన్ నిర్మించనున్నానని తెలిపారు. బిసిలకు ఇది ప్రయోజనకరమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ రావు మాట్లాడుతూ బిసి వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వాలని తెలిపారు. ఓటేసే ముందు ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని సూచించారు. బిసి జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని బ్రిలియంట్, బిగెస్ట్ క్యాస్ట్ అని వివరించారు. బిసి కులాల వారంతా ఒక్కో రంగంలో నిష్ణాతులని తెలిపారు. భావితరాల కోసం బిసి లకు రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఏ పార్టీ బిసిలకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆ పార్టీకి మద్దతు తెలపాలని, ఏ పార్టీ ఇవ్వని పక్షంలో బిసిలు స్వతంత్ర అభ్యర్థిగా అయినా పోటీ చేయాలని తెలిపారు. బిసిల కోసం పార్టీ ని సైతం ఏర్పాటు చేసేందుకు సిద్దమని, బిసి వ్యక్తిని సీఎంగా చూడాలన్నదే తమ ఆశయమన్నారు.
ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మాదాసు మురళీ, మల్లెల భాస్కర్, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సిద్దం సభకు తరలి వెళ్లిన వైసీపీ నేతలు

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**
అనంతపురం జిల్లా, రాప్తాడులో జరిగే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు ఆదివారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్నతుంబలం, కల్లుకుంట, గవిగట్టు, బసలదొడ్డి, కంబలదిన్నె, జాలవాడి, హెచ్ మురవణి, పెద్దకడబూరు తదితర గ్రామాల్లోని వైసీపీ శ్రేణులు ప్రత్యేక బస్సులలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడులో జరిగే సిద్ధం సభ చరిత్రలోనే నిలిచిపోయిందని స్పష్టం చేశారు. ఎంత మంది కలిసి వచ్చినా జగన్ విజయాన్ని ఆపలేరన్నారు. ఇచ్చిన మాట తప్పితే ఓటు వేయొద్దని చెప్పిన దమ్ము, ధైర్యం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రా రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, దస్తగిరి, శాంతప్ప, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లే...

## చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు వలంటీర్లను అవమానించారు

## భవిష్యత్తులో కూడా వలంటీర్లే ప్రజా సేవకులు

## ఎంపీపీ పేరిచర్ల, జడ్పిటిసి కాండ్రేగుల, ఏఎంసి మా జీ చైర్మన్ తిరుమాని





**భీమవరం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా వాలంటీర్లు పనిచేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తున్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నర సింహారావు, ఏఎం సి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు .పేర్కొన్నారు. స్థానిక ఎస్ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం భీమవరం మండలానికి సంబంధించిన వాలంటీర్లను సత్కరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టినప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు వలంటీర్లను అవమానకరంగా మాట్లాడారని గుర్తు చేశారు. కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం వలంటీర్లకు సమాజంలో అత్యంత గౌరవాన్ని ఇచ్చి ప్రజల్లో తమకంటూ గుర్తింపునిచ్చారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ నియమించి వారి ద్వారా ఆ కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందించే కార్యక్రమం చేశారని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత దగ్గరగా చేయడానికి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి వాలంటీర్ వ్యవస్థకు అనుసంధానం చేశారని అన్నారు. రాష్ట్రంలో చూస్తే 2 లక్షల 55 వేల214 మంది వలంటీర్లు, అదే మాదిరిగా 2 లక్షల 55 వేల 93 మంది సచివాలయ సిబ్బంది ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలలో జరిగిన పాలనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పాలనకు ఎంతో వ్యత్యాసం ఉందని, 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేయడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో వాలంటీర్లే ప్రజా సేవకులుగా బలోపేతం అవుతారని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. భీమవరం మండలంలో సేవా వజ్ర అవార్డులు ఇద్దరికి వచ్చాయని వారికి 45 వేల చొప్పున, సేవ రత్న అవార్డులు ఐదుగురికి వచ్చాయని వారికి 30 వేలు చొప్పున, మిగిలిన 363 మంది వాలంటీర్లకు 15 వేల చొప్పున నగదు పురస్కారాలను అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లి మరోసారి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తామని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అమలు చేయడానికి ఉంటుందని అన్నారు. భీమవరం నియోజక వర్గంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నిత్యం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, ఏ సమయంలో అయినా ప్రజలందరికీ అందుబాటులోనే ఉన్నారని అన్నారు. కరోనా సమయంలో వలంటీర్లకు తోడుగా ఆయన కూడా పనిచేశారని గుర్తు చేశారు. కరోనా బాధితుల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి ఆరోగ్య భద్రతకు ఆక్సిజన్ మిషన్లు కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరామన్, సర్పంచులు కోళ్ల బాలకృష్ణ, చిల్లే వెంకటేష్, జల్లా కొండయ్య, ఆరేటి వీరస్వామి నాయుడు, ఒడుగు ముత్యాలరావు, కేతా నాగబాబు, రామాని శివాజీ వర్మ, అల్లూరి శ్రీహరి రాజు, ఎంపీటీసీలు తిరుమాని తులసీరావు, రామాని నరసింహారావు, కొప్పర్తి సత్యనారాయణ, కోమటి రాంబాబు, నా మన మహేష్, మద్దాల రమణ, కొట్టి కుటుంబరావు, గొట్టుముక్కల పద్మరాజు, శ్రీరాంపురం ఫణి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ప్రపంచానికే అది గురువు శ్రీరామకృష్ణ పరమహంస

**భీమవరం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**



పుట్టిననాటి నుంచి ఒక యుగపురుషుడు అవుతాడని జ్యోతిష్యులు చెప్పిన మాటలు రామకృష్ణ పరమహంస యుగ పురుషుడుగా పిలువ బిడ్డరాని, ఆధ్యాత్మిక ప్రపంచానికే అది గురువు శ్రీరామకృష్ణ పరమహంస అని పలువురు వక్తలు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో స్థానిక క్విట్ ఇండియా స్థూపం వద్ద శ్రీరామకృష్ణ పరమహంస జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు కలిగొట్ల గోపాలశర్మ, రీడర్స్ ఫోరమ్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రపంచంలోనే శ్రీరామకృష్ణ మిషన్, శ్రీరామకృష్ణ సేవాసమితిలు ద్వారా అనేక దాతృత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అర్అర్ డిఎస్ కళాశాల అధ్యాపకులు పి అమూల్య రావు, చెల్లబోయిన రంగారావు, ఎస్ కే చాన్ భాషా, దేవరపు వెంకటేశ్వర రావు, ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న ఎస్ ఆర్ కే ఆర్ లో సంకేత- 2 కే 24 జాతీయస్థాయి సింపోజియం




**భీమవరం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**
భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన సంకేత 2కె 24 పేరిట జాతీయ స్థాయి విద్యార్థి సింపోజియం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఇటీవల అన్ని రంగాల్లోని విరివిగా ఉపయోగిస్తున్న డ్రోన్ టెక్నాలజీ పై వర్క్ షాప్ కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ పి రామమూర్తి రాజు, డాక్టర్ ఎస్ రాజేష్,, ఇందుకూరి పవన్ కుమార్ వర్మ, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

# శృంగవృక్షం సచివాలయాన్ని ప్రారంభించిన శాసన మండల చైర్మన్ కొయ్యే మోషన్ రాజు

**భీమవరం, ఫిబ్రవరి 18(శ్రీచక్ర):**
పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలంశృంగవృక్షం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ఆదివారం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు డీసీసీబీ ఛైర్మన్ ఉండి వైస్సార్సీపీ ఇన్చార్జి పీవీల్ నరసింహరాజు లు ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో శృంగవృక్షం సర్పంచ్ జంగం సూరి బాబు పంచాయితీ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.





# భీమవరం 35వ వార్డు సచివాలయంలోజగనన్న గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డిఓ




**భీమవరం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
జగనన్న గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఆదివారం భీమవరం ఆర్డీవో శ్రీనివాసులరాజు పరిశీలించారు. ఆదర్శ్ నగర్ ఏరియాలోని 35వ సచివాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ పనితీరును ఆకస్మిక తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ చేస్తున్న విఆర్వో పి. డి. ఎస్. సుబ్బారావు (బాబి), ఎడ్మిన్ ప్రసాద్ లతో ఆర్డీవో మాట్లాడారు. లబ్ధిదారుల వేలిముద్రలు సరిగ్గా పడకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం అవుతుందని వీఆర్వో ఆర్డిఓకు వివరించారు. ప్రభుత్వ కార్యకలాపాలు భాగంగా ప్రజలకు సేవ చేయటంలో ఆదివారం కూడా విధులకు హాజరైన వీఆర్వో బాబి, అడ్మిన్ ప్రసాదులనుఆర్డీవో అభినందించారు. లబ్ధిదారులతో కొంతసేపు ఆర్డిఓ మాట్లాడారు. ఎవరివైనా వేదముద్రలు సరిగా స్కాన్ కాకపోతే వేచి ఉండాలని లబ్ధిదారులకు వివరించారు.

# గంజాయి అక్రమ రవాణా పై పోలీస్ ఉన్నతాధికారుల విచారణ

**జెన్కో ఉద్యోగులను విచారించిన పోలీస్ అధికారులు**





**చింతూరు, ఫిబ్రవరి18(శ్రీచక్ర) :**
మోతుగూడెం జెన్కో ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో శనివారం దొరికిన గంజాయి పై పోలీసు ఉన్నతాధికారులు ఆదివారం విచారణ చేపట్టారు. ఈ గంజాయి అక్రమ రవాణాలో 9 మంది జెన్కో ఉద్యోగుల పాత్ర ఉందని తెలుస్తుంది.దీంతో పోలీస్ ఉన్నతాధికారులు అనుమానితులైన జెన్కో ఉద్యోగులను పోలీస్ స్టేషన్ కి పిలిపించి విచారణ చేపట్టారు.అసలు గంజాయి మోతుగూడెంలోని జెన్కో ఐ ఎన్ టి యు సి కార్యాలయంలోకి ఎలా వచ్చింది ?అనే దానిపై లోతుగా ఆరా తీస్తున్నారు.జెన్కో ఉద్యోగుల పాత్ర లేకుండా కార్యాలయంలోకి గంజాయి ఏ విధంగా వస్తుంది అనే కోణంలో సైతం విచారణ చేపట్టారు.గంజాయి అక్రమ రవాణాలో జెన్కో ఉద్యోగుల కీలక పాత్ర ఉన్నట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు.పోలీస్ ఉన్నతాధికారులు ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో దొరికిన గంజాయిలో ఎవరి పాత్ర ఉందో తేల్చి చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.ఈ అక్రమ గంజాయి రవాణా పై పోలీసు ఉన్నతాధికారుల విచారణ పూర్తి అయిన పిదప పోలీసు ఉన్నతాధికారులు వివరాలు వెల్లడించే అవకాశం ఉందని తెలుస్తుంది.

కాలం చెల్లిన లాంచీలో ప్రయాణం

# ప్రజల ప్రాణాలకు భద్రత ఏది?

**వెంటాడుతున్న గత ప్రమాదాలు**





**వేలేరుపాడు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**
వేలేరుపాడు మండలం రుద్రంకోట గోదావరి రేవు నుంచి కాలం చెల్లిన,అనుమతులు లేని పంటు,మర బోట్లు,లాంచీలను నిర్వాహకులు ఉపయోగిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిండుగోదారిలో ఎప్పుడు.. ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.మరో "కచ్చులూరు"తరహా దుర్ఘటన జరగక ముందే సంబంధిత అధికారులు దృష్టి సారించాలని,కాలం చెల్లిన వాటిని సీజ్ చేసి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**పరిమితికి మించి ప్రయాణం..**
ఏజెన్సీ ప్రాంతాలైన వేలేరుపాడు మండలం రుద్రంకోట గోదావరి రేవులో లాంచీలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడంతోపాటు నిబంధనలకు నీళ్లొదులుతూ కనీసం లైఫ్ జాకెట్లు కూడా ఇవ్వకుండా ప్రయాణికులను తరలిస్తున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకున్న లాంచీ నిర్వాహకులు అధికఛార్జీలను వసూలు చేస్తున్నా, కనీస భద్రతా ప్రమాణాలను కూడా పాటించకున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.

# బి.సిలకు చట్ట సభలలో వాటా సాధన కోసం దేశ వ్యాప్త సమగ్ర కులగణన జరపాలి

**జాతీయ బి.సి. ప్రజా సంక్షేమ సంఘం : జాతీయ అధ్యక్షులు - గూడూరి వెంకటేశ్వరరావు**





**భీమవరం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
భారత దేశంలో బి.సి కులాల లెక్కలు లేకపోవుట వలన దేశంలో 60 శాతం అనగా సగ భాగం పైనే ఉన్న బి.సి కులాల ప్రజలు తీవ్రంగా నష్టపోవుచున్నారు అని సామాజికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో బి.సి రంగాల వారు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారుఅని స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా జనాభాలో అత్యధిక శాతం ఉన్న బి.సి కులాల జనగణన జరుగకపోవుట వలన బి.సి. ప్రజలు మన దేశ స్వాతంత్ర్య ఫలాలు అనుభవించుట లేదు అని జాతీయ బి.సి. ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు అని అన్నారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రాజుల కళ్యాణ మండపంలో ఆల్ బీసీ సంక్షేమ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ బిసి సంక్షేమ సంఘం నాయకులసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఉపాధ్యక్షుడు చింతాడ శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు కొమ్మోజు కన్నబాబు డాక్టర్ శ్రీను, మహిళా విభాగం విజయ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూదేశంలో బి.సి. లకు ఒక న్యాయం, ఇతర వర్గాలకు ఒక న్యాయం జరుచుతున్నది. ప్రస్తుత 75 సంవత్సరాలుగా పాలన సాగిస్తున్న పాలకులు బి.సి కులగణన చేయకుండా కుట్రలు చేయుచున్నారు. బ్రిటీషు ఇండియా పాలనలో 6 సార్లు 1881 నుండి 1930 వరకు దేశంలో ఉన్న 6500 పైగా ఉన్న కులాలకు కుల ఆధారిత జనగణన ద్వారా లెక్కలు చేసారుఅని కానీ భారత దేశంలో స్వదేశీ పాలన అమలులోకి వచ్చిన తరువాత బి.సి కులగణన చేయకుండా కుట్రలు చేస్తున్నారు అని 2011లో యు.పి.ఏ ప్రభుత్వ హయాంలో సోషియా యకనమిక్ కాస్ట్ బేస్డ్ సెన్సెస్ జనాభా లెక్కలు చేసినా వాటిని బయట పెట్టలేదు. 2018లో సాక్షాత్తు అప్పటి కేంద్ర హోం మంత్రి రాజనాథ్ సింగ్ 2021లో జరుగబోయే జనగణనలో బి.సి కులాల లెక్కలు చేస్తామని ప్రకటించారు అని అన్నారు. అందువలనే బి.జె.పి పార్టీ 2019 ఎన్నికలలో 300 పైచిలుకు యం.పి స్థానాలు బి.సి ప్రజలు కట్టబెట్టారు. నరేంద్ర మోది బి.సి. కులాలలో య.బి.సి కులాల వ్యక్తి కావడం వలన ఆయన దేశానికి ప్రధాన మంత్రి అయితే బి.సి.ల కష్టాలు తీరుతాయని దేశంలో ఉన్న 80 కోట్ల బి.సి ప్రజలు భావించారు అని అన్నారు .కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి అని ఎన్నో సార్లు భారత దేశ అత్యునత న్యాయస్థానం సుప్రీం కోర్టు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు బి.సి లకు పెంచాలి అని కేసులు వేసినప్పుడు కులాల జనాభా లెక్కలు ఉంటే రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచవచ్చు అని పలుమార్లు వెల్లడించింది అని కేంద్రంలో బి.సి మంత్రిత్వ శాఖ లేకపోవడం బి.సి కులాల వారంతా అది అవమానంగా భావిస్తావున్నారు. బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించాలని బి.సిల డిమాండ్లు నెరవేరాలంటే ఉధ్యమం ఒక్కటే మార్గమని అన్నారు. జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడకల శ్రీదేవి,, ఎస్ కల్పన, రజిని, చిట్టూరి దర్గా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు. జిల్లాల మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విశాఖలో కొణతాల రామకృష్ణ నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్





జనసేనాని పవన్ కల్యాణ్ నేడు విశాఖలో పర్యటించారు. పార్టీ నేత కొణతాల రామకృష్ణ నివాసానికి వెళ్లారు. పవన్ కు సాదర స్వాగతం పలికిన కొణతాల శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు. ఇది మర్యాదపూర్వకంగా జరిగిన భేటీ అని జనసేన పార్టీ వెల్లడించింది. ఉత్తరాంధ్రలో బలమైన నేతగా ఉన్న కొణతాల రామకృష్ణ చాలాకాలంగా రాజకీయాలకు దూరంగా ఉండి, ఇటీవలే జనసేనకు దగ్గరయ్యారు. అయితే, కొణతాల వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. కొణతాల అనకాపల్లి పార్లమెంటు స్థానం బరిలో దిగుతారని వార్తలు రాగా, తాజాగా అనకాపల్లి ఎంపీ బరిలో నాగబాబు పేరు కూడా తెరపైకి వచ్చింది. దీనిపై జనసేన అధినాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# చిల్లకూరు మండలం వైసీపీ నుండి 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



**గూడూరు, ఫిబ్రవరి18 (శ్రీచక్ర) :**
చిల్లకూరు మండలం బూదనం గ్రామం నుండి వైసీపీ కి చెందిన 50 కుటుంబాల వారిని,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన-పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు & నియోజకవర్గ ఇంచార్జ్ పంచాయతి నాయకులు మైలాం శ్రీనివాసులు రెడ్డి,అరవభూమి దస రధరామిరెడ్డి, మట్టం ఓం నమశివయ్య అధ్వర్యంలో వల్లూరు శ్రీనివాసులు ,సోంగా ఏడుకొండలు,పల్లమాల సునియిల్ కుమార్,మల్లి అంకయ్య,అరూరు మస్తానయ్య,జంగం రామయ్య నేరెళ్ళ పెంచలయ్య ప్రకాష్ తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు యమ్ డి అబ్దుల్ రహీం,చిల్లకూరు మండల నాయకులు అన్నం మునిశేఖర్ గౌడ్,గుండాల లీలావతి,మేకల్ కుమార్తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడుగా... సయ్యద్ మస్తాన్



**మర్రిపాడు, ఫిబ్రవరి18 (శ్రీచక్ర) :**
మర్రిపాడు మండల కేంద్రంలోని ఓ భవనంలో ఆదివారం నాడు బిజెపి మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జి రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు నాయకులు కార్యకర్తలకు ఆదేశించారు. గ్రామాల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం మర్రిపాడు మండల నూతన బిజెపి అధ్యక్షులుగా నందవరం గ్రామానికి చెందిన సయ్యద్ మస్తాన్ దాదా ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సయ్యద్ మస్తాన్ దాదాను బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డికి,బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సద్ద.రమేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు మురళి రెడ్డి, నాయకులు సుబ్బయ్య, సురేష్, సాంబయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబసభ్యులే

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**

**బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న వైనం**

**స్వంత నిధులు అందచేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి**




**ఆత్మకూరు నియోజకవర్గం, ఫిబ్రవరి19 (శ్రీచక్ర) :**
ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గ పర్యటనల్లో భాగంగా సమస్యల్లో ఉన్న పలువురు బాధితులను స్వంత నిధులతో ఆదుకుంటూ నియోజకవర్గ ప్రజలంతా తమ కుటుంబసభ్యులేనంటూ తన విజయీభవయాత్రను కొనసాగిస్తున్నారు.విజయీభవయాత్రలో ఇటీవల కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయిన ఇరువురు చిన్నారులకు రూ.లక్ష స్వంత నిధులను అందచేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం అక్బరాబాద్ లో నిర్వహించిన విజయీభవయాత్రలో మరో దివ్యాంగుడికి రూ.60వేలు స్వంత నిధులు అందచేసి తన దాతృత్వాన్ని మరోమారు చాటుకున్నారు.అక్బరాబాదు గ్రామానికి చెందిన శేషారెడ్డి పోలియోతో బాధపడుతు వైద్యం, కుటుంబ ఖర్చులతో దయనీయ పరిస్థితుల్లో ఉన్నాడని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే మేకపాటి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. శేషారెడ్డి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి తక్షణమే రూ.60వేలు చెక్కును శేషారెడ్డి, కుటుంబసభ్యులకు అందచేసి వైద్య ఖర్చులకు వినియోగించుకోవాలని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం కూడా అందచేసేలా చూస్తామని వారికి హామి ఇచ్చారు.గతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సైతం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పలువురు బాధితులకు స్వంత నిధులను అందచేసి ఆదుకున్న సంఘటనలు అనేకం. ప్రస్తుతం నిర్వహిస్తున్న విజయీభవయాత్రలో సైతం కష్టాల్లో ఉన్న బాధితుల గురించి తెలుసుకుని స్వయంగా వారికి ఆర్థిక సహాయం అందచేస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారు. ఎమ్మెల్యే మేకపాటి దాతృత్వం పట్ల పలువురు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

## ఆర్టీసీ బస్సుల తరలింపుతో ప్రయాణికులకు అగచాట్లు

**పేదల ఎలా పోతే నాకేంటి సిద్ధం సభలకు బస్సులు ఉంటే చాలు**


**యధేచ్ఛగా అధికార దుర్వినియోగం**

**మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు**



**ఉదయగిరి/కలిగిరి, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
కలిగిరి మండలం లోని పెద్ద కొండూరు పంచాయతీ పెద్దపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు గ్రామస్తులతో సమావేశం అయ్యారు. గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనంతపురంలో జరుగు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభకు జన సమీకరణ కోసంగా ఆర్టీసీ బస్సులను తరలించడంతో ప్రయాణికులు నాన అగచాట్లు పడుతున్నారు. సీఎం సభ ప్రయాణికులకు శాపంగా మారడంతో ప్రభుత్వ తీరుపై ప్రజల మండిపడుతున్నారు. మాది పేదల ప్రభుత్వం అంటూ మాటలతో ఊదరగొట్టే జగన్.. అధికారం చేపట్టినప్పటి నుంచి వారిని ఏదో ఒక విధంగా ఇబ్బందులకు గురిచేస్తూనే ఉన్నారు. ప్రజలు ప్రయాణించే ఆర్టీసీ బస్సులను భారీ సంఖ్యలో అధికార పార్టీ పెట్టే సభలకు మళ్లించి ప్రజలను అవస్థలు పాలు చేశారు. పేదల ఎలా పోతే నాకేంటి సిద్ధం సభలకు బస్సులు ఉంటే చాలు అనే విధంగా రాక్షసి పాలన సాగిస్తున్నారు. సీఎం సభ ప్రజలకు నరకంగా మారడంతో అనేక చోట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెజ్జం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు యారం కృష్ణయ్య, రైతు నరేంద్ర, చెరుకూరి వెంకటాద్రి నాయుడు, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరపున పెండ్లి కానుక అందజేత



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
నియోజకవర్గం లోని వింజమూరు మండలం లో అశోక్ నగర్ కు చెందిన గంగపట్ల పుల్లయ్య (లేట్) – దొరసానమ్మ పుత్రిక స్వాతి వివాహం సందర్భంగా ఆదివారం నాడు ఉదయగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ తరపున పదివేల రూపాయలను (Rs.10,000/-) పెండ్లి కానుక వధూవరులైనటువంటి సతీష్ –స్వాతి నూతన దంపతులకు అందజేశారు. అనంతరం వారికి కాకర్ల ట్రస్ట్ అధినేత సురేష్ తరపున ట్రస్ట్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మల్లినేని పవన్ కుమార్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంగం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ



**సంగం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**
ఆత్మకూరు నియోజకవర్గం జనసేన నాయకులు నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు సంగం గ్రామ జనసేన సీనియర్ నాయకులు మావిళ్ళ ఆనందరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు అంతకుముందు . సంఘం బ్యారేజ్ నుండి తాసిల్దార్ కార్యాలయంలో వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇరిగేషన్ బంగాళాలు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నియోజకవర్గ ఇన్చార్జ్ నలశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఒక్కొక్క కార్యకర్త 10 మంది ఓటర్ల చేత పార్టీకి ఓట్లు ఏపించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాలన ఎలా కొనసాగుతుండేది ప్రజల్లోకి వెళ్లి చెప్పాలని అందరిని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు శూన్యం అయినాయని స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించలేక అధికార పార్టీ నాయకులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్టు విజయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ. పార్టీ అభ్యర్థి గెలిచేందుకు అందరినీ కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదేనా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం కరువు



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 18(శ్రీచక్ర):**
గూడూరు రెండవ పట్టణంలోని వెంకటగిరి& విందూరు మిని బైపాస్ రోడ్డు లో ఎక్కడ పడితే అక్కడ చనిపోయిన బర్రెలు, పందులు, కోళ్ల వ్యర్థాలు, చనిపోయినా దూడలను పారవేస్తు ఉన్నారు రోడ్డుకు దగ్గరలో స్కూళ్లు, కాలేజీలు ఉన్నందున ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుంది దీనిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి అంటూ అక్కడ ప్రజలు బీసీ కాలనీ, నరసింగరావు పేట ఏరియా వాసులు ఇబ్బందిగా ఉంది అంటూ మండిపడుతున్నారు దీనిపై ఇప్పటికైనా గూడూరు మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి స్థానికులు కోరుతున్నారు అటుగా వెళ్లే వాహన చోదకులకు కుళ్లిపోయిన వాసన వస్తూ ఉండటంలో రోగాలు బారిన పడే అవకాశం ఉంది వాహన చోదకులు తెలియజేస్తున్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

**కందుకూరు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**



కందుకూరు మండలం పలుకూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు ఈరోజు పెద్దఎత్తున తరలివచ్చి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు★ సమక్షంలో టిడిపిలో చేరారు. కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు ఆధ్వర్యంలో వీరంతా టిడిపిలో చేరారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని, కష్టనష్టాల్లో మీకు తోడుగా ఉంటానని నాగేశ్వరరావు వారికి హామీ ఇచ్చారు. మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా, నా ఇంటి తలుపు తడితే వెనువెంటనే స్పందిస్తానని అన్నారు.

## రమేష్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన నంబూరి

**నెల్లూరు బ్యూరో, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) :**



ఉదయగిరి బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ సురేష్ రెడ్డి ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీకి సంబంధించిన కార్యకర్త ముడుముల రమేష్ రెడ్డిని సీతారామపురం లో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. దుత్తలూరులో అతనిని సీఐ గిరిబాబు కొట్టి అరెస్ట్ చేశారను ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తాము రమేష్ రెడ్డిని కలవడానికి ప్రయత్నం చేసినప్పటికీ పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ ఘటన మానవ అవహక్కుల ఉల్లంఘనకు దారితీస్తుందన్నారు. దొంగ కేసులు పెట్టించి రమేష్ రెడ్డిని ఇబ్బంది పెట్టడం పట్ల పోలీస్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. అరెస్ట్ చేసిన రమేష్ రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని కావాలి డిఎస్పి వెంకటరమణ సమగ్ర విచారణ జరిపి. ఏ అధికారి అయితే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారో వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకుంటే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సీతారామపురం, వరికుంటపాడు మండలం లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల మీద అక్రమ అరెస్టుల మీద కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు. ఉదయగిరి నియోజకవర్గ పోలీస్ ఉన్నత అధికారులు , భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గాని , సామాన్య ప్రజల పైన అక్రమ కేసులు పెడితే న్యాయపోరాటం చేస్తామన్నారు. అంతేకాకుండా ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షుడు వంశధార్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి దృష్టి తీసుకుని వెళ్లి అక్రమ అరెస్టు చేసిన చేయించిన వారిపై పోలీసులపై న్యాయమైన చర్యలు కోసం పోరాటం చేస్తామని సురేష్ రెడ్డి తెలిపారు.

## సంగం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ

**సంగం, ఫిబ్రవరి 19(శ్రీచక్ర):**



ఆత్మకూరు నియోజకవర్గం జనసేన నాయకులు నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు సంగం గ్రామ జనసేన సీనియర్ నాయకులు మావిళ్ళ ఆనందరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు అంతకుముందు . సంఘం బ్యారేజ్ నుండి తాసిల్దార్ కార్యాలయంలో వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇరిగేషన్ బంగాళాలు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నియోజకవర్గ ఇన్చార్జ్ నలశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఒక్కొక్క కార్యకర్త 10 మంది ఓటర్ల చేత పార్టీకి ఓట్లు ఏపించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాలన ఎలా కొనసాగుతుండేది ప్రజల్లోకి వెళ్లి చెప్పాలని అందరిని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు శూన్యం అయినాయని స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించలేక అధికార పార్టీ నాయకులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్టు విజయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ. పార్టీ అభ్యర్థి గెలిచేందుకు అందరినీ కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదేనా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పొంచి ఉన్న ప్రమాదం

### పట్టించుకోని రోడ్డు భవనలశాఖ
### ఆదుమరిస్తే గాలిలో ప్రణాలు

శ్రీచక్ర - బాలాయపల్లి : నాయుడుపేట - వెంకటగిరి రోడ్డు మార్గం బాలాయపల్లి మండలం సంగవరం రోడ్డు వద్ద ప్రధాన రహదారి పై మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారి ఉండటంతో స్థానికులు ఈ గుంత లో ఎవరైనా ప్రమాదాల బారిన పడతా రేమోనని ముల్లకంపనను అడ్డుగా వేసి ఉన్నారు. ఆర్ అండ్ బి అధికారులు దెబ్బతిన్న రహదారిని పట్టించుకోవడంలేదని స్థానికులతో పాటు వాహన దారులు వాపోతున్నారు. ఈ రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, స్కూల్ బస్సులు, ఇదే మార్గంలో ప్రయాణించాల్సి ఉంది. ప్రమాదం పొంచి ఉందని తెలిసినా అధికారులు రహదారికి మరమ్మత్తులు చేపట్టకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు దెబ్బతిన్న రహదారి కి మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు.

# బర్డ్ ఫ్లు వైరస్ భయం.. భయంగా ప్రజలు






శ్రీచక్ర బాలాయపల్లి :
బర్డ్ ఫ్లూ వ్యాధి సోకితే మానవ జాతి వూపిరి తిత్తుల మీద శ్వాసకోశ వ్యవస్థ మీద ప్రభావం చూపి ప్రాణాలు పోయేప్రమాధం ఉంది.దింతో బర్డ్ ఫ్లు వైరస్ తో బాలాయపల్లి మండల ప్రజలు భయం.. భయంగా జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.పక్కనే ఉన్న నెల్లూరు జిల్లాలోని ఈవ్యా ధి ప్రబలడంతో ప్రజలు కలవర పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి.నెల్లూరు జిల్లా కలెక్టర్ అధికారులు అప్రమత్తంగా వుండాలి అని ఆదేశాఖలు జారిచేసి గ్రామాల్లో అవగాహన కల్పించి దండోరాలు వేస్తున్నారు. వ్యాధి నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం లోని చాట్లగుట్ట, కోవూరు మండలం లోని గుమ్మళ్ళ దిబ్బ ప్రాంతాలలో బర్డ్ ఫ్లూ వ్యాధి తో కోళ్లు చనిపోయాయి,ఈవిషయం అందరికి తెలిసిందే. ఎక్కడ పడితే అక్కడ కోళ్లు మృతి దేశాలు పాడేస్తున్నారు. ఇంత వరకు తిరుపతి జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు భయాందోళ నలకు గురవుతున్నారు.ఇక చికెన్ షాప్ యాజమానుల్లో చైతన్యం తేవాలి గ్రామాల పరిధిలో సానిటైజేషన్ చేయాలి అని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించాలని కోరు తున్నారు..



# చావు నుంచి త్రుటిలో తప్పించుకున్నాం.. రష్మిక మందన్న పోస్ట్ వైరల్





ప్రముఖ సినీ నీటి రష్మిక మందన్న నిన్న తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని అభిమానులతో పంచుకున్నారు. హైదరాబాద్ వెళ్లేందుకు ముంబైలో రష్మిక విమానమెక్కింది. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం తిరిగి ముంబై ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. ఆ వెంటనే రష్మి తన సహ నటి, తనతోపాటు ప్రయాణిస్తున్న శ్రద్ధాదాస్ కలిసి తీసుకున్న ఫొటోను షేర్ చేస్తూ చావు నుంచి తాము ఎలా తప్పించుకున్నదీ వెల్లడించింది. అది చూసిన ఫ్యాన్స్ ఆందోళన చెందారు. రష్మిక, శ్రద్ధాదాస్ ఇద్దరూ ముంబై నుంచి విమానంలో హైదరాబాద్ బయలుదేరారు. విమానం టేకాఫ్ అయిన అరగంట తర్వాత అనుకోని సాంకేతిక కారణాలతో విమానం వెనక్కి వచ్చి ల్యాండైంది. ఈ ఘటనపై విస్తారా విమానం అధికార ప్రతినిధి స్పందిస్తూ విమానం టేకాఫ్ తర్వాత సాంకేతిక సమస్య కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించాల్సి వచ్చిందని తెలిపారు. సమస్యను గుర్తించిన పైలట్లు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా విమానాన్ని వెనక్కి మళ్లించాలని నిర్ణయించారని తెలిపారు. అవసరమైన పరీక్షల తర్వాత విమానం మళ్లీ సేవల్లోకి వచ్చిందని, ఆలోగా ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానాలకు చేర్చినట్టు తెలిపారు.

## 20 వ తేది మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 89 వ జయంతి

**కోట, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నేదురుమల్లి. జనార్దన్ రెడ్డి 89 వ జయంతిని పురస్కరించుకొని 20 వ తేదీన మంగళవారం ఉదయం 9 గంటలకు నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమాన్ని విద్యానగర్ లోని యన్.బి.కే.ఆర్. విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్మించిన నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్ నందు ఫౌండేషన్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు యన్. బి.కే.ఆర్.ఐ.ఎస్.టి.డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ రక్తదాన కార్యక్రమానికి నెల్లూరునుంచి రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్,డి. యస్.ఆర్.గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,గూడూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది దాతల నుంచి రక్తాన్ని సేకరించుటకు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో వరుసగా 2018, 2019,2020,2022 సంవత్సరాలకు అత్యధికంగా రక్తయూనిట్లను సేకరించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రాజభవన్ లో అవార్డులను స్వీకరించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో యన్.బి.కే.ఆర్ సంస్థల విద్యార్థులు టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది తో పాటు స్నేహితులు,బంధువులు,అభిమానులు పాల్గొని రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు.ఈ రక్తదాన శిబిరంతో పాటు జనార్దన్ రెడ్డి గారి జయంతి సందర్భంగా నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో ప్రజలకుస్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ను వాకాడు,విద్యానగర్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా వెంకటగిరిలో వాటర్ ట్యాంకర్స్ ని,అంబులెన్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇవి కాకుండా ప్రతి సంవత్సరం యన్.బి.కే ఆర్.సంస్థ లో చదివే ప్రతిభకలిగిన విద్యార్థులకు కళాశాల కి కట్టవలసిన ఫీజు లో కొంత భాగాన్ని నేదురుమల్లి ఫౌండేషన్ కల్పిస్తున్నట్లు తెలిపారు.

## మీ సమస్యలు కోసం పోరాడుతాం

**శ్రీచక్ర, బాలాయపల్లి:**



ప్రజాసమస్యలపై పోరాడి సాదిస్తామని వెంకటగిరి సమ న్వయ కర్త గూడూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నా రు.ఆదివారం మండ లంలోని అంబలపూడి గ్రా మంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పగ డాల వెంకటరమణ అధ్వర్యంలో పవన్ కళ్యాణ్ నాయకత్వం లో జనంలోకి జనసేన కార్యక్రమంలో గడప గడప కు వెళ్ళి జన సేన పార్టీ సిద్ధాంతాలను మ్యాని ఫెస్టోను బాబు ష్యు రిటి భవిషత్తు గ్యారం టీ పత్రాల తో ప్రచారం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతు అంబలపూడి గ్రామంలో తాగునీటి కి ప్రజలు అల్లాడుతుంటే అధికార పార్టీ నాయకులు నిద్రపోతున్నారని ప్రశ్నించారు.పంటలకు సాగు నీళ్ళు చాలా అందిన కాడకల్లా అప్పులు చేయడం జరుగుతుందని ఆరోపించారు.అరంధతివాడలో వర్షం పడితే మోకాలు లోతు నీళ్ళలో పడాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఇక డ్రైనేజీ కాలువ లేవు. సీసీ రోడ్లు లేదన్నారు.ఇక వీదిలైట్లు వెలిసిన దాఖలాలు లేవని తెలిపారు.అంతేకాకుండా దళితలు వ్యవ సాయ భూముల్లో వెళ్లేందుకు దారులు లేవని ఆరోపించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గాజు గ్లాస్ సైకిల్ గుర్తుల కు ఓటు వేసి జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వాలను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బాలాయపల్లి మండల అధ్యక్షులు పగడాల వెంకటరమణ, అంబలపూడి జనసేన నాయకులు మండల ఉపాధ్యక్షులు అడసలపల్లి వినోద్ కుమార్, కార్యదర్శి పల్లి పాటి.రూపేష్ కుమార్, టీడీపీ మొరవనేని భాస్కర్, నరసింహ,కోటి,రాజేష్, మన్మధ, వంశీ, హరి శేఖర్, మహేంద్ర,హర్ష, ప్రభాకర్, లోకేష్, గౌతమ్, జూ.కోటి, శంకర్, విష్ణు, మురళి, సురేష్ , సాయి, శివకృష్ణ , ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
గూడూరు విద్యార్థులు ప్రయోజకులు అయిన అనంతరం వారి చదివిన విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అల్యూమినియం అసోసియేషన్ జి.ఐ సి టి అధ్యక్షుడు చంద్రమోహన్ మంగళ గిరి పేర్కొన్నారు ఆదివారం గూడూరు పట్టణంలోని గూడూరు ప్రభుత్వ సిరామిక్ కల శాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చదువుకున్న అభివృద్ధికి శక్తి మేర మా అసోసియేషన్ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకుని వారు చదువుకున్న విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటు పడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో , కళాశాల ప్రిన్సిపా ల్ సత్యనారాయణ రావు , రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుబ్బా రావు, అసోసియేషన్ సెక్రెటరీ నక్క సుబ్రమణ్యం, శ్రీనివాస రావు, ట్రేజరర్ పాండు వేముల, నరసింహులు, సభ్యులు అరుణ్ కుమార్, రామ కృష్ణా, కోట వెంకటేష్, విజయ లక్ష్మి , జాలేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు : సీఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 :**
మేడారంలో ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క, సారలమ్మ జాతరకు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జాతర నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో శనివారం ఆమె సచివాలయం నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. 'జాతరలో దాదాపు 4,800 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6,000 బస్సులను మేడారానికి నడుపుతున్నాం. దాదాపు 9,000 మంది బస్ డ్రైవర్లను నియమించాం. జాతరలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు 4,000 మంది కార్మికులను నియమించాం. 5,600 మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిర్వహణకు వెయ్యి మందిని నియమించాం. గద్దెల దర్శనానికి క్యూ-లైన్ల ఏర్పాటు పూర్తయింది. జాతరలో కల్తీ ఆహార పదార్థాలను నిరోధించడానికి ఫుడ్ చెకింగ్ ఇన్‌స్పెక్టర్లనూ నియమించాం. కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణకు ఐదుగురు ఐఏఎస్ అధికారులను నియమిస్తున్నాం' అని తెలిపారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీజీపీ రవిగుప్తా, ఎండోమెంట్స్, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ముఖ్య కార్యదర్శులు శ్రీనివాసరాజు, సందీప్‌కుమార్ సుల్తానియా, రిజ్వీ, వాణీ ప్రసాద్, నాగిరెడ్డి, రాహుల్ బొజ్జా, క్రిస్టినా జెడ్ చోంగ్తు, శరత్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు హక్కులపై, చట్టాల రిజర్వేషన్ అవగాహన సదస్సు





**కనిగిరి, ఫిబ్రవరి 18(శ్రీచక్ర):**
ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతం గార్లపేట రోడ్డు శ్రీ వెంకటేశ్వర దేవస్థానం దగ్గర నెలకొల్పబడిన శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల ఆశ్రమం నందు శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దోసపాటి నరసయ్య ముందుగా దివ్యాంగులకు మూడు సంవత్సరాల ఆర్.టి.సి రాయితీ బస్సు పాసులను అంద జేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యంగుల కు చట్టాలపై, హక్కుల గురించి రిజర్వేషన్ గురించి అవగాహన తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు కింద తెలియపరిచిన హక్కులను వెంటనే అమలుపరచాలి.ఆర్ పి డి యాక్ట్ 2016 వెంటనే అమలు చేయాలి2) ప్రతి ఒక్క దివ్యం గునకు అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలి 3) పెండింగ్ లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి4) ప్రతి ఒక్క దివ్యాంగునకు సామాజిక పెన్షన్ 3000 నుండి 6 వేలకు పెంచాలి 5) వివిధ కారణాల చేత తొలగించిన పెన్షన్లు వెంటనే పునః రుద్ధించాలి6) కరెంటు బిల్లుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క దివ్యాంగునకు పింఛన్ ఇవ్వాలి 7) కుటుంబ సభ్యులలో గవర్నమెంట్ ఉద్యోగం ఉన్న దివ్యంగునకు ఖర్చుల నిమిత్తం ( బండి పెట్రోలు వగైరా) సహాయం చేసేవారు ఎవరు ఉండరు, కనుక మానవతా దృక్పథంతో దివ్యాం గులకు పెన్షన్ ఇవ్వాలి.8) అర్హత కలిగిన ప్రతి ఒక్క దివ్యాంగునకు, టెక్నో ఇల్లు / ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలి. 9), విద్యార్హతతో సంబంధం లేకుండా శారీరక దివ్యాంగులకు సబ్సిడీతో కూడిన మూడు చక్రాల మోటార్ సైకిల్ ( యాక్టివా) అందజే యాలి. 10) ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో దివ్యాంగునకు 5% రిజర్వేషన్ పటిష్టంగా అమలు చేయాలి.11) దివ్యాంగులు, దివ్యాంగులు గాని ,దివ్యాం గులు సకలాంగులు కానీ పెళ్లి చేసుకుంటే పెళ్ళి కానుక రూ.2,00,000/-లు అందజేయాలి. 12) ప్రతి జిల్లాలో దివ్యాంగునకు ఉపాధి నిమిత్తం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి. 13) చిల్లర దుకాణాలు పెట్టుకున్న దివ్యాంగునకు సబ్సిడీతో కూడిన కరెంటు ఇవ్వాలి. 14) రోస్టర్ పాయింట్ 10కి కుదించాలి. 15) విభజించిన జిల్లా కేంద్రంలో దివ్యాంగుల కొరకు (వికలాంగుల సంక్షేమ శాఖ గవర్నమెంట్ హాస్పిటల్ ,ఆఫీసులో సేవలు కొన సాగాలి. 16) ప్రతి ఒక్క నియో జకవర్గంలో దివ్యాంగుల కొరకు కమిటీ హాల్ ఏర్పాటు చేయాలి. 17) ఇటీవల కొందరి దివ్యాంగులకు శాంక్షన్ అయినా టెక్నో గృహాలు గ్రౌండ్ ఫ్లోర్లలో ఏర్పాటు చేయాలి.18) ప్రతి ఒక్కరికి , ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగులకు రాంప్లు ,వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి. 19) ప్రతి ఒక్క దివ్యాంగునకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి. 20) దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి లేదా కాంట్రాక్ట్ బేసిక్ అయిన ఉద్యోగం కల్పించాలి.21) దివ్యాంగులకు సంక్షేమ శాఖ అండ్ కార్పొరేషన్ 5,000 కోట్లు బడ్జెట్ కేటాయించాలి. 22) 20 సంవత్సరాలు నిండిన ప్రతి దివ్యాంగులకు పెళ్లితో సంబంధం లేకుండా అంత్యోదయ 35 కేజీలు రేషన్ కార్డు ఇవ్వాలి. 23) వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి. 24) 80% దాటిన వికలాంగులకు ఎస్కార్ట్ సౌకర్యం కల్పించాలి వారికి, హాఫ్ టికెట్ తో రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లేలా వర్తింప చేయాలి. 25) వికలాంగులకు బడి కొట్టు పెట్టుకున్న వారికి ఉచిత విద్యుత్ సప్లై ఇవ్వవలెను. 26) దివ్యాంగులకు ప్రతి మునిసిపాలిటీ, పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి షాపులు 5% దివ్యాంగులకు కేటాయించాలి. 27) దివ్యాంగులకు ప్రత్యేక వసతులు అనగా సభ్యత్వంతో కూడిన కరెంటు మరియు వారి పిల్లలకు ఉచిత విద్య మరియు వైద్యం కల్పించి జీవనోపాధి భరోసా కల్పించాలి. 28) ప్రభుత్వ ఆఫీసుల్లో, ప్రైవేటు సంస్థల్లో క్యాంపులు నిర్మించాలి. ఈ కార్యక్రమంలో సమస్థ జనరల్ సెక్రెటరీ డి సంధ్య, కనిగిరి మండల దివ్యాంగుల అధ్యక్షులు పాలూరు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఇంద్రకంటి, దేవ సహాయం, కార్యదర్శి ఇండ్ల వెంకట రమణయ్య సంస్థ సభ్యులు ఎర్రగుంట్ల రాజు, అరికట్ల ఆచారి, కిషోర్, శ్రీను సాయి,తదితరులు పాల్గొన్నారు.

## మీరు సిద్ధం అయితే... నేను సంసిద్ధం
# అంటున్న ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, ఫిబ్రవరి18(శ్రీచక్ర):**
రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయటంలో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు దూసుకుపోతున్నారు. వరుసగా గ్రామాలలో పర్యటిస్తూ, క్యాడర్ కు దిశానిర్దేశం చేస్తూ వారిలో ఉత్సాహం నింపుతున్నారు. గుడ్లూరు మండలం చెమిడిదిపాడు, స్వర్ణాజిపురం గ్రామాలలో పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరగగా, ఇంటూరి నాగేశ్వరరావు ముందుగా గ్రామంలోని పార్టీ సీనియర్ నాయకులతో చర్చించారు. వారి సూచనలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో వర్దినేని వెంకట్రావు, చిత్తారి మల్లికార్జున, కారసాల శ్రీనివాసులు, చిత్తారి శ్రీనివాసులు, చీర్ల మాలకొండయ్య, కాకు నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరు వైసీపీ ఇంచార్జి గా అరవింద్

**కందుకూరు, ఫిబ్రవరి18 (శ్రీచక్ర):**



కందుకూరు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జిగా కటారి అరవింద్ యాదవ్ నియమితులైనారు. నెల్లూరు జిల్లా గూడూరు లోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గా ఉంటూ ప్రస్తుత తమిళనాడు ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్ ఎస్ రాజకన్నప్ప కోడలు. కందుకూరు నియోజకవర్గం ఏర్పడిన తర్వాత అటు మానుగుంట మహేందర్ రెడ్డి వారి కుటుంబం దివి శివరాం వారి కుటుంబం తప్ప మరో ఒకరు పోటీ చేసిన వారు లేరు ఇప్పుడు మానుగుంట మహేందర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటి విరమించుకున్న తర్వాత మొట్టమొదటిసారిగా ఒక మహిళకు అధికార పార్టీ నుండి నియోజకవర్గ సమన్వయకర్తగా పనిచేయబోతున్నారు.

# కవలకుంట్ల గ్రామంలో నీళ్ల ట్యాంకర్లు ఏర్పాటు చేసిన వైసీపీ నేత తాటిపర్తి





**ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
పుల్లలచెరువు మండలం కవలకుంట్ల గ్రామంలో నీటి సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కవలకుంట్ల వైస్సార్సీపీ నాయకులు ఈ విషయాన్ని ఎర్రగొండపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి తన సొంత నిధులతో కవలకుంట్ల గ్రామం లో ట్యాంకర్ల ద్వారా వాటర్ సప్లై చేయటం వల్ల ఆ గ్రామ ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు వెంటనే మాకు ఈ కరువు రోజులలో నీళ్లు సప్లై చేసినందుకు తాటిపర్తి చంద్రశేఖర్ కి చాలా సంతోషమని ధన్య వాదాలు తెలియజేశారు.

# 32 వైసీపీ కుటుంబాలు టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరిక



**ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**
దోర్నాల పట్టణంలోని వడ్డెర కాలనీ నందు ఎర్రగొండపాలెం ఇన్చార్జి టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో వైసీపీ నుండి 32 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారిని ఎరిక్షన్ బాబు పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. టిడిపితోనే తమ పిల్లల భవిష్యత్తు అని, వైసీపీ విధానాలు నచ్చకనే తాము టిడిపిలో చేరామని తెలిపారు. యర్రగొండపాలెంలో ఎరిక్షన్ బాబు ని గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.


# శ్రీరాముని దర్శనార్థం అయోధ్య బయలుదేరిన విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు



**ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి18(శ్రీచక్ర) :**
అయోధ్య శ్రీ బాల రాముని దర్శనార్థం విశ్వహిందూ పరిషత్ ప్రకాశం విభాగ్ (విశ్వహిందూ పరిషత్ ఒంగోలు జిల్లా, మార్కాపురం జిల్లా) కార్యకర్తలు 70 మంది రైల్వే శాఖ ఏర్పాటు ఏర్పాటుచేసిన ప్రత్యేక రైలుబండి "ఆస్తా" ద్వారా అయోధ్య బయలుదేరారు. విశ్వహిందూ పరిషత్ ప్రకాశం విభాగం ఒంగోలు జిల్లా మరియు మార్కాపురం జిల్లా నుండి విచ్చేసిన కార్యకర్తలు పలికిన జై శ్రీరామ్ నినాదాలతో ఒంగోలు రైల్వే స్టేషన్ మార్మోగినది. దక్షిణాంధ్రా కార్యకర్తలను కలుపుకొంటూ విజయవాడ నుండి బయలుదేరిన రైలు బండి గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, యర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు, మహబూబ్ నగర్, కాచిగూడ, కాజీపేట, బలార్షా, గూండియా, బాలాఘాట్, జబల్ పూర్, కట్ని, మణిక్ పూర్, ప్రయాగ్ రాజ్, జవున్ పూర్, షాగంజ్ మీదుగా అయోధ్య ధామ్ స్టేషన్ చేరుతుందని విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముఖ్ రాధా రమణ గుప్తా జంధ్యం తెలిపారు. హిందువుల 500 సంవత్సరాల ఎదురు చూపుల తర్వాత అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట అనంతరం అయోధ్య ప్రయాణం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ఎందరో త్యాగధనుల ఫలితం, న్యాయమైన తీర్పు రాకతో... మన సమకాలిన కాలంలో దివ్యమైన భవ్య రామమందిరం నిర్మాణమవడం మన అదృష్టమని పేర్కొన్నారు. ప్రయాణ సమయం అధికమైనా అందరితో కలసి ప్రయాణం అనుభూతి వర్ణనాతీతమన్నారు. అయోధ్య నుండి తిరుగు ప్రయాణం 23వ తేది ఉదయం 8.30 గం.లకు ఒంగోలు చేరుతామని వివరించారు.

# వాడపల్లి, ద్రాక్షారామం క్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుపాటి

**ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసిన నిర్వాహకులు**




**పామూరు, ఫిబ్రవరి 18 (శ్రీ చక్ర) :**
ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పంచారామ క్షేత్రాలలో ఒకటైన ద్రాక్షారామంలోని భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ సభ్యులు, కాపు సామాజిక వర్గ యువ నాయకులు ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆకుపాటికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు బంధువులు పాల్గొన్నారు.

# మహానేత వైయస్సార్ విగ్రహాలు ఆవిష్కరణ

**కొండేపి, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర):**
సింగరాయకొండ లో రాష్ట్ర వైద్యభాగ అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి వారి సతీమణి శ్రీపతి బత్తుల సుప్రజా రెడ్డి(ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్ పర్సన్) ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆర్చి రెండు వైయస్సార్ విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జరిగింది.ముఖ్య అతిథులుగా రాష్ట్ర పుర పాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి కొండపి నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో పూల వర్షంతో మహానేత వై.ఎస్ ఆర్ విగ్రహం ప్రారంభించబడినది .ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి .చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మా వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షు ఛైర్మన్ జంకే వెంకటరెడ్డి , ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత రాష్ట్ర న్యాయ సలహాదారుడు జూపూడి ప్రభాకరావు ముఖ్య అతిధులుగా పాల్గొనగా సింగరాయకొండ మండల వివిధ హోదాల్లో వున్న ముఖ్య నేతలకు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# హోసన్నా మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ఇన్ చార్జీ



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**
యర్రగొండపాలెంలోని హోసన్నా మందిరంలో వైసీపీ ఇన్చార్జ్ తాటిపార్తి చంద్రశేఖర్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆదివారం హోసన్నా మందిరంలో పాస్టర్ మోజేష్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ ప్రార్ధన కార్యక్రమంలో మాజీ ఎఎంసీ ఛైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పీటీసీ చేదూరి విజయ బాస్కర్, సర్పంచ్ అరుణ బాయి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.


# యం యస్ ఆర్ బాలికల జూనియర్ కళాశాల లో 32వ వార్షికోత్సవ వేడుకలు



**కనిగిరి, ఫిబ్రవరి 18(శ్రీచక్ర):**
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని యం యస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల లో 32వ వార్శికోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడుతూ బాలికలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలన్నారు. చెడు సహవాసాలు, అసాంఘిక కార్యక్రమాల జోలికి పోకుండా లక్ష్యాన్ని చేదించే దిశగా విద్యలో రాణించాలన్నారు. ఆకతాయిల వలలో పడి భవిష్యత్తును పాడు చేసుకోరాదని సూచించారు. కౌమార దశలో కలిగే కోరికల పట్ల కఠినత్వంగా ఉంటూ భవిష్యత్తును బంగారు బాట చేసుకోవాలన్నారు. నేటి బాలికలే రేపటి తరాలకు మార్గదర్శకులు కావాలని సూచించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యకోసం జగనన్న విద్యా దీవెన వసతి దీవెన మరెన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ప్రతి ఒక్క బాలిక కష్టపడి ఉన్నత చదువులు చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ మహిళలు తల్లిగా, చెల్లిగా, అక్కగా భార్యగానే గాక ఓర్పుకు సహనానికి మహిళలు పెట్టింది పేరన్నారు అటువంటి మహిళా లోకం ప్రస్తుతం రాణించని రంగం అంటూ ఏదీ లేదన్నారు. విద్య ద్వారానే అన్ని సాధ్యమని ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. కనిగిరి వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శిల శిల్పం కావాలంటే ఉలి దెబ్బలు తప్పవని, అవి భరించిన నాడే రాయి కూడా భగవంతుని స్థానంలో ఉంటుందని, ఆ విధంగా విద్యార్థి దశలో శ్రమించి చదువుకుంటే మంచి మంచి ఉద్యోగాలతో ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆయన అన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్ ఎం కె విజయలక్ష్మి ,మాలకొండా రెడ్డి కనిగిరి ఎమ్మెస్సార్ కాలేజీ ప్రిన్సిపాల్ టి వెంకట్ రెడ్డి.ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాత్రికులందరు పోలీస్ వారికి సహకరించాలి
### చీరాల రూరల్ ఎస్ఐ ఎమ్ వి. శివకుమార్

**చీరాల, ఫిబ్రవరి 18(శ్రీచక్ర):**



చీరాల వాడరేవ్ ప్రాంతంలో ఆదివారం ఈపురుపాలెం ఎస్ ఐ యాత్రికులకు కొన్ని సూచనలు తెలియజేశారు.ఈ సందర్భం గా ఎస్ ఐ శివకుమార్ మాట్లాడుతూ...సముద్ర స్నానానికి వచ్చేటువంటి యాత్రికులు అందరూ సముద్ర స్నానం చేసేవారు లోతట్టు ప్రాంతానికి వెళ్లకుండా రెండవ అల దాటకుండా తీరం వెంబడే స్నానాన్ని చేయవలెను అని అన్నారు.మీయొక్క సామాను ల కు మీరే భద్రత వహించాలి అని అన్నారు.దొంగలు ఉంటారు జాగ్రత్త అని తెలియజేశారు.మద్యం త్రాగి సముద్ర స్నానం చేయరాదు. అని తెలిపారు. మీయొక్క వాహనాలను సముద్రంలోనికి తీసుకొని రారాదు అని అన్నారు. అపరిచిత వ్యక్తులు అమ్మేటువంటి తినుబండారాలు కొనరాదు అని అన్నారు.చుట్టుపక్కల ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడుతున్నా, రెచ్చగొడుతున్న వెంటనే పోలీసు వారికి సమాచారం అందిచాలన్నారు.దయ చేసి పోలీసు వారికి సహకరించి చిన్న పిల్లలను మీ వెంటే ఉంచుకొని సముద్ర స్నానాన్ని ఆచరించవలెను తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు సరస్సులో చేపల చెరువులు తవ్వితే కఠిన చర్యలు





**అభయారణ్యంపై ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణ కట్టుదిట్టం**

**ఐదవ కాంటూరు అక్రమ చేపల చెరువులు త్రవ్వకుండా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు**

**52 మంది అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తో టీంలు**

**అక్రమ చేపల చెరువులు త్రవ్వకాలకు పాల్పడే వారిపై చర్యలు**

**వన్యప్రాణి చట్టం 1972 ప్రకారం కఠిన చర్యలు**

**వన్యప్రాణుల విభాగం డివిజనల్ అటవీ శాఖ అధికారిణి యం.హిమ శైలజ**

**దెందులూరు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**

కొల్లేరు అభయారణ్యం ఐదవ కాంటూరు పరిధిలో ఎక్కడ అక్రమ చేపల చెరువులు త్రవ్వకుండా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వన్యప్రాణుల విభాగం డివిజనల్ అటవీ శాఖ అధికారిణి యం. హిమ శైలజ తెలిపారు. దినిలో భాగంగా పైడిచింతపాడు, మల్లవరం, బొబ్బిలిలంక గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొల్లేరు 5వ కాంటూరు పరిధిలో ఎటువంటి అక్రమ చేపల చెరువుల త్రవ్వకాలు జరపకుండా పటిష్టమైన నిరోధక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారు ఇప్పటికే అటవీశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. కొల్లేరు అభ అరణ్యం పరిధిలో అక్రమ చేపల చెరువు త్రవ్వకాలు జరుగుతున్నాయని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో కొల్లేరు అభ అరణ్య పరిరక్షణ కొరకు రాజమండ్రి ముఖ్య అటవీ సంరక్షణ అధికారి వారి ఆదేశాల మేరకు డివిజనల్ అటవీ శాఖ అధికారి వన్యప్రాణుల విభాగం వారి అధ్యక్షతన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ నియమించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి రాజమండ్రి సర్కిల్ పరిధిలోని అటవీశాఖ అధికారులను, సిబ్బందిని ఏలూరు వన్యప్రాణుల విభాగం కార్యాలయంలో సమావేశపరిచి వారికు అభయారణ్యం పరిరక్షణపై తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. సుమారు 52 మంది అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి కొల్లేరు అభయారణ్యంలో ప్రభుత్వ భూములలో చెరువులు తవ్వకాలు జరగకుండా తనిఖీ చేయడం జరిగిందన్నారు, అందులో భాగంగా పైడి చింతపాడు , మల్లవరం, బొబ్బిలిలంక గ్రామాలలో పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు. కొల్లేరు ఐదవ కాంటూరు పరిధిలో ఎటువంటి అక్రమ చేపల చెరువులు త్రవ్వకాలు జరపరాదని అట్లు జరిపిన వారిపై వన్యప్రాణి చట్టం 1972 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్ ను కొల్లేరు అరణ్యంలో నిరంతరం గస్తీ తిరుగుతూ ఎక్కడ అక్రమ చేపల చెరువులు త్రవ్వకాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఆమె అన్నారు.

**సిబ్బంది కొరత తీరేదెప్పుడో...**

కొల్లేరు అక్రమ చెరువులకు అడ్డుకట్ట వేసేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతున్నప్పటికీ ఒకపక్క సిబ్బంది కొరత మరోపక్క రాజకీయ నాయకులు ఒత్తిడి యంత్రాంగంపై ప్రభావం చూపుతోంది. అక్రమ చెరువుల తవ్వకాల జరుగుతున్నాయని సమాచారం తెలుసుకున్న సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోగా బడా బాబులు ఫారెస్ట్ ఉద్యోగులను నిర్బంధించిన సంఘటనలు లేకపోలేదు. ఫారెస్ట్ శాఖలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని క్రింది స్థాయి ఆఫీసర్ లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

# దంగల్ సినిమా బాల నటి మృతి పై తండ్రి తీవ్ర ఆవేదన





అమీర్ ఖాన్ ప్రధాన పాత్రలో బ్లాక్ బాస్టర్ విజయం సాధించిన 'దంగల్' సినిమాలో బబితా కుమారి ఫోగట్ పాత్రలో బాల నటిగా మెప్పించిన సుహానీ భట్నాగర్ చనిపోయింది. అరుదైన ఆటో ఇమ్యూన్ వ్యాధి 'డెర్మటోమయోసిటిస్'తో ఫిబ్రవరి 16న ఆమె ఢిల్లీలో మృతి చెందింది. కేవలం 19 ఏళ్ల వయసులో చనిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దంగల్ చిత్ర బృందం కూడా ఈ విషయాన్ని నిర్ధారించింది. తన కూతురికి వచ్చిన వ్యాధిపై సుహాని తండ్రి మీడియాతో మాట్లాడారు. " రెండు నెలల క్రితం సుహాని ఒక చేతిలో వాపు వచ్చింది. సాధారణమైన వాపుగా భావించాం. తర్వాత మరొక చెయ్యి కూడా వాచింది. ఆ తర్వాత క్రమంగా శరీరమంతా వ్యాపించింది. చాలా మంది వైద్యులను సంప్రదించినప్పటికీ ఆమె అనారోగ్య సమస్యను గుర్తించలేకపోయారు. 11 రోజుల క్రితం సుహానిని ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించాం. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో ఆమెకు అరుదైన 'డెర్మటోమయోసిటిస్' వ్యాధి ఉన్నట్టు నిర్ధారణ అయ్యింది. ఈ వ్యాధికి స్టెరాయిడ్స్ మాత్రమే చికిత్స. అయితే స్టెరాయిడ్స్ తీసుకున్న తర్వాత ఆమె శరీరంలో రోగనిరోధక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమైంది. రోగనిరోధక శక్తి మొత్తం బలహీనపడింది. ఆస్పత్రిలోనే ఇన్‌ఫెక్షన్‌కు గురైంది. ఆమె ఊపిరితిత్తులు బలహీనపడ్డాయి. ఊపిరితిత్తుల్లో ద్రవం పేరుకుపోయి శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా మారింది. ఫిబ్రవరి 16 సాయంత్రం సుహాని ప్రాణాలు విడిచింది" అని సుహాని తండ్రి కన్నీరు చమర్చారు. సుహాని తల్లి కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. సుహాని చిన్నప్పటి నుంచి మోడలింగ్ చేసేదని, సుమారు 25,000 మంది పిల్లలు పోటీ పడగా 'దంగల్' సినిమా నటించే అవకాశం సుహానికి దక్కిందని గుర్తుచేసుకుంది. సుహాని ప్రస్తుతం మాస్ కమ్యూనికేషన్, జర్నలిజంలో కోర్సు చేస్తోందని, రెండవ సంవత్సరం చదువుతుండగా ఈ విషాదం జరిగిందని వాపోయింది. కాగా సుహాని మరణవార్త వినడం చాలా బాధ కలిగిస్తోందని అమీర్ ఖాన్ ప్రొడక్షన్ హౌస్ ప్రకటించింది. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఇతర నటీనటులు కూడా సోషల్ మీడియా వేదికగా తమ నివాళులు అర్పిస్తూ పోస్టులు పెట్టారు.

## చంద్రబాబుపై కరణం బలరాం ఫైర్..



**చీరాల, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**
చీరాలశాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరాం మాట్లాడుతూ...టీడీపీ అధినేత చంద్రబాబు నాపై ఇంకొల్లు సభలో తీవ్ర విమర్శలు చేశారు. కరణం బలరాం ఒక దుర్మార్గుడు అని ఇంకొల్లు సభలో బాబు నిప్పులు చెరిగారు.చంద్రబాబు నన్ను దుర్మార్గుడిగా అభివర్ణించారు అని అన్నారు.ఇంకొల్లు సభలో నాపై అవాకులు, చెవాకులు పేల్చారు. కానీ చంద్రబాబు లాంటి నమ్మించి మోసం చేసే దుర్మార్గుడిని నేనింత వరకు చూడలేదని తెలిపారు. మీ చరిత్ర ఏందో.. నా చరిత్ర ఏందో తేల్చుకుందాం రా.. అని సవాల్ విసిరారు. మీరు అయిన రండి.. లేదా మీ ఆఫీస్‌కు నన్ను రమ్మన్నా వస్తానని చాలెంజ్ చేశారు. 2019లో టీడీపీ తరుపున చీరాల నుండి పోటీ చేస్తానని తాను అడగలేదని స్పష్టం చేశారు. మిమ్మల్ని ఎవరో ఏదో అన్నారనీ.. నన్ను చీరాలకు పంపించారు.. అయినప్పటికి నా సత్తాతో చీరాలో గెలిచానని చెప్పారు. పార్టీలకతీతంగా చీరాల ప్రజలు నన్ను గెలిపించారని తెలిపారు. చీరాలలో నన్ను గెలిపించే సత్తా చంద్రబాబుకు ఉంటే.. మంగళగిరిలో స్వయంగా ఆయన కొడుకు లోకేష్ మంగళగిరిలో ఎందుకు ఓడిపోయాడని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో వైసిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల జోడయాత్రను జయప్రదం చేయండి

### మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్ మాదిగ

**ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**



ఈనెల 21న ప్రారంభం కానున్న మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనకై హైదరాబాదులో జరిగే మాదిగల జోడయాత్రను జయప్రదం చేయాలని రాయి శెట్టి ఉపేందర్ మాదిగ మాదిగ ప్రజలకు విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా తొర్రూర్ లో జరిగిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో జరిగే మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనకై మాదిగల పంతం బిజెపి అంతం అనే నినాదంతో ఈనెల 21 నుంచి హైదరాబాద్ అమీర్పేట్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న తొలి విడత జూడో యాత్రను మాదిగలు మాదిగ విద్యార్థులు మేధావులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఎస్సీ వర్గీకరణ విషయంలో తీర్పును రిజర్వుంచిన సుప్రీంకోర్టు తీర్పును వెంటనే వెలువరించాలని నిరుద్యోగులుగా ఉన్న మాదిగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ లలో అన్యాయం జరగకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుంటే ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని బొంద పెడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో మాదిగ జేఏసీ తొర్రూరు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి మెగా స్పందన




**చీరాల, ఫిబ్రవరి 18 (శ్రీ చక్ర) :**
చీరాల పట్టణం రోటరీ కమ్యూనిటీ హాలులో ఐకాన్ హాస్పిటల్ మరియు రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 300 మంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలను పొందారు. ముందుగా పట్టణంలో 2కె రన్ నిర్వహించి నడక యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వైద్యుల కొండలరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చిన్న వయసులోనే అనేకమంది వివిధ రోగాల బారిన పడుతున్నారన్నారు. నేను ఈ ప్రధాన కారణం జీవనశైలితోపాటు ఆరోగ్యం పై అవగాహన లేకపోవడమేనన్నారు. చాల రోగాలకు నడక ద్వారానే పరిష్కారం లభిస్తుంది అన్నారు. వైద్య శిబిరంలో షుగర్బీ,పీ, హార్ట్, నరములు, కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శ్రీనివాసరావు, డాక్టర్ ఐ బాబురావు, కృష్ణమూర్తి, రాఘవరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గాలాయగూడెం శ్రీఅచ్చమ్మ తల్లి దర్శించుకోనున్న హీరో కొణిదెల వరుణ్ తేజ్

**దెందులూరు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**
మండలంలోని గాలాయగూడెంలో జరుగుతున్న శ్రీ అచ్చమ్మ తల్లి 67 వ ఉత్సవాలలో భాగంగా ఈనెల 21వతేదీ బుధవారం సాయంత్రం మెగాప్రిన్స్ కొణిదెల వరుణ్ తేజ్ , ఆపరేషన్ వాలంటైన్ చిత్ర డైరెక్టర్ శక్తి ప్రతాప్ సింగ్ హడా, ప్రొడ్యూసర్లు సందీప్ ముద్ద, నందకుమార్ అబ్బినేని చిత్ర బృందం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మెగా అభిమానులు మరియు భక్తులు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయగలరని కోరారు.

## ఏలూరు అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### గారపాటి చౌదరికి ఓటు వేసి మద్దతుగా నిలవాలి: ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్

**దెందులూరు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) :**



ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి నేత గారపాటి చౌదరిని గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ఆదివారం పెదవేగి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. అంకన్నగూడెం, రాట్నాలకుంట, పెదవేగి, ఏలూరులోని చోదిమెళ్ళ లో పర్యటించి ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి గురించి, తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి నిస్వార్ధంగా గత 16 సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో అలరించారు. సినీ గాయని గాయకులు అరుణ్ కౌండిన్య, వినుత్న పాడిన పాటలు స్థానికులల్లో ఉత్సాహం నింపాయి. ప్రధాని మోడీ భారతదేశాన్ని అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారని బిజెపి అభ్యర్థి గెలుపుతోనే ఏలూరు అభివృద్ధి సాధ్యమని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మోడీ పాలన,తపన చౌదరి సేవలు పైన పలు ప్రశ్నలు స్థానికులను అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు ఉండవల్లి వెంకటరావు, నియోజకవర్గ కోకన్వీనర్ పెనుబోయిన రమేష్, కొత్త మధుసూదన్, పంచకర్ల రఘు, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.